సంపుటి :02 సంచిక :207 పేజీలు :05

వెల ₹5

అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

శనివారం 11, అక్టోబర్ 2025



- కాకతీయ టెక్స్‌టైల్ పార్కు యూనిట్‌లో తయారీ
- హర్షం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

02

# అంతర్జాతీయ మార్కెట్‌కు వరంగల్ టీషర్టులు



# వరంగల్ లో ఇంక్యూబేషన్ కేంద్రం

- నల్లగొండ జిల్లాలో కూడా.. కేయూ, ఎంజీయూ ఒప్పందాలు
- తెలంగాణను 'ఇన్నోవేషన్ హబ్'గా మార్చాలన్నదే ప్రభుత్వ ధ్యేయం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- హైదరాబాద్‌లో కాకతీయ యూనివర్సిటీ ఫార్మా అలుమ్ని

02



# కొండా సురేఖ Vs పొంగులేటి

## తెరపైకి ఇద్దరు మంత్రుల వివాదం



- మేడారం టెండర్ల విషయంలో భేదాభిప్రాయాలు
- అభివృద్ధి పనుల టెండర్ల మళ్లింపుపై సురేఖ అభ్యంతరం
- పొంగులేటి తన మనిషికి కేటాయించుకున్నారని ఫిర్యాదు
- ఉమ్మడి జిల్లాలో హాట్ టాపిక్‌గా మంత్రుల వివాదం

04

తెలంగాణ కాంగ్రెస్ పరిధిలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పొన్నం ప్రభాకర్ మధ్య దున్నపోతు వివాదం మరువక ముందే పార్టీలో మరో వివాదం మొదలైంది. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఓ తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ ఇద్దరి మంత్రుల మధ్య వివాదం ఉమ్మడి వరంగల్ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. మేడారం అభివృద్ధి పనుల టెండర్ల విషయంలోనే ఇద్దరి మధ్య భేదాభిప్రాయాలు వచ్చాయని సమాచారం.

- అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి



# కాంగ్రెస్‌లో నయా జోష్

## తెలంగాణలో సంఘటన్ సృజన్ అభియాన్

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై హైకమాండ్ దృష్టి సారించింది. స్థానిక నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో, డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీల (డీసీసీ) అధ్యక్షుల నియామక ప్రక్రియను ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఈ ప్రక్రియకు 'సంఘటన్ సృజన్ అభియాన్' అని నామకరణం చేసింది. రాష్ట్రంలోని 35 జిల్లాలకు డీసీసీ అధ్యక్షులను ఎంపిక చేసేందుకు ఏఐసీసీ తరఫున 22 మంది సీనియర్ నేతలను పరిశీలకులుగా నియమించారు. మాజీ ముఖ్యమంత్రులు, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యులు, మాజీ కేంద్ర మంత్రులు వంటి కీలక నేతలు ఈ జాబితాలో ఉన్నారు. ఈ నియామక ప్రక్రియను వీలైనంత త్వరగా, అక్టోబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని అధిష్టానం భావిస్తోంది. – అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి

- డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ షురూ
- రాష్ట్రానికి 22 మంది ఏఐసీసీ పరిశీలకులు
- వారం రోజుల పాటు జిల్లాల్లో పర్యటన
- పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి ప్రతి జిల్లా నుంచి ఐదారుగురి పేర్లు సిఫార్సు
- ఈ నెల 15 నాటికి హైకమాండ్‌కు నివేదిక

02

# సుప్రీంకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం?

- సుదీర్ఘంగా ప్రభుత్వ పెద్దల మంతనాలు
- బీసీ కోటాపై హైకోర్టు స్టే విధింపుపై నిర్ణయం
- ఎన్నికల నోటిఫికేషన్ స్టే తీర్పు పైనా...

02



# సీజేఐపై దాడిని ఖండిస్తున్నాం

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పరికిరత్నం



అక్షర దర్బార్, నల్లబెల్లి: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయిపై జరిగిన దాడిని ముక్తకంఠంతో ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పరికి రత్నం మాదిగ తెలిపారు. ఎమ్మార్పీఎస్, మాల మహానాడు సంయుక్తంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "దేశ అత్యున్నత న్యాయస్థానాధిపతిపై దాడి జరగడం ప్రజాస్వామ్యానికి మచ్చ" అని అన్నారు. "ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేకపోతే సామాన్య పౌరుడి భద్రత ఏమిటి?" అని ప్రశ్నించారు. బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. అలాగే, అక్టోబర్ 13న జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద, అక్టోబర్ 15న మండల తహసీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పరికి కూర్నల్, ప్రతాప్ మాదిగ, నాకెళ్లి అనిల్, బొమ్మకంటి అనిల్, శ్రీనివాస్ మాదిగ, బోట్ల నరేష్, బోట్ల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లో నయా జోష్

- తెలంగాణలో సంఘటన్ సృజన్ అభియాన్
- డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ షురూ
- రాష్ట్రానికి 22 మంది ఏఐసీసీ పరిశీలకులు
- వారం రోజుల పాటు జిల్లాల్లో పర్యటన
- పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి ప్రతి జిల్లా నుంచి ఐదారుగురి పేర్లు సిఫార్సు
- ఈ నెల 15 నాటికి హైకమాండ్‌కు నివేదిక

అక్షర దర్బార్, ప్రతినిధి :
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై హైకమాండ్ దృష్టి సారించింది. స్థానిక నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో, డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీల (డీసీసీ) అధ్యక్షుల నియామక ప్రక్రియను ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఈ ప్రక్రియకు 'సంఘటన్ సృజన్ అభియాన్' అని నామకరణం చేసింది. రాష్ట్రంలోని 35 జిల్లాలకు డీసీసీ అధ్యక్షులను ఎంపిక చేసేందుకు ఏఐసీసీ తరఫున 22 మంది సీనియర్ నేతలను పరిశీలకులుగా నియమించారు. మాజీ ముఖ్యమంత్రులు, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ



(సీడబ్ల్యూసీ) సభ్యులు, మాజీ కేంద్ర మంత్రులు వంటి కీలక నేతలు ఈ జాబితాలో ఉన్నారు. ఈ నియామక ప్రక్రియను వీలైనంత త్వరగా, అక్టోబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని అధిష్టానం భావిస్తోంది.

### జిల్లాల్లో పరిశీలకుల పర్యటన..

వాస్తవానికి, ఏఐసీసీ నియమించిన ఈ 22 మంది పరిశీలకులు ముందస్తు షెడ్యూల్ ప్రకారం ఈనెల 4వ తేదీ నుంచే క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సి ఉంది. అయితే, స్థానిక ఎన్నికల దృష్ట్యా ఆ కార్యక్రమాన్ని తాత్కాలికంగా ఆగిపోయింది. ప్రస్తుతం స్థానిక ఎన్నికల ప్రక్రియలో కొంత సమయం దొరకడంతో, నిలిచిపోయిన డీసీసీల నియామక ప్రక్రియను పునః ప్రారంభమైంది. శనివారం ఏఐసీసీ పరిశీలకులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. వీరంతా తమకు కేటాయించిన జిల్లాల్లో వారం రోజుల పాటు విస్తృతంగా పర్యటించనున్నారు.

### జాబితా సిద్ధం ఇలా..

పరిశీలకుల వారం రోజుల పర్యటన అనంతరం డీసీసీ అధ్యక్ష పదవికి అనుకూలమైన అభ్యర్థుల జాబితాను సిద్ధం చేస్తారు. వారు ప్రతి జిల్లా నుంచి పార్టీకి విధేయత, సీనియారిటీ, సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకొని ఐదుగురు లేదా ఆరుగురు పేర్లను సిఫారసు చేస్తూ, ఈ నెల 15 నాటికి హైకమాండ్ కు నివేదిక సమర్పించనున్నారు. సిఫారసు చేసే జాబితాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసీ సామాజిక వర్గాల నుంచి ఒక్కో పేరును చేర్చడం ప్రధాన అంశంగా ఉంది. ఈ చర్యల ద్వారా డీసీసీ అధ్యక్షుల నియామకం అక్టోబర్ నెలాఖరులోగా పూర్తిచేసి, పార్టీని గ్రామస్థాయి వరకు బలోపేతం చేయాలని, తద్వారా రాబోయే స్థానిక ఎన్నికలకు కొత్త నాయకత్వంతో వెళ్లడం రాజకీయంగా కాంగ్రెస్ కు కలిసివస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

### క్షేత్ర స్థాయిలో సమావేశాలు..

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించిన వివరాల ప్రకారం, ఈ పరిశీలకులు ప్రతి జిల్లాలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తారు. క్షేత్రస్థాయిలో జిల్లా ఇన్చార్జి మంత్రులు, జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలందరినీ కలుసుకుని, డీసీసీ అధ్యక్షులుగా ఎవరిని నియమిస్తే బాగుంటుందనే దానిపై అభిప్రాయాలు, వివరాలు సేకరించనున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఇచ్చిన స్పష్టమైన సూచనల మేరకు, ఈ మొత్తం ప్రక్రియలో పారదర్శకత, కఠిన నియమాలను పాటిస్తూ నియామకాలు జరుగుతాయి.

# అంతర్జాతీయ మార్కెట్ కు వరంగల్ టీషర్టులు

- కాకతీయ టెక్స్ టైల్ పార్కు యూనిట్ లో తయారీ
- హర్షం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, అక్షర దర్బార్: వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు పరిధిలోని తొలి యూనిట్ ఉత్పత్తి ప్రారంభమైంది. ఇక్కడ తయారైన టీషర్టులు ప్రపంచ మార్కెట్లకు ఎగుమతి అవుతున్నాయి. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం ఎక్స్ వేదికగా వ్యక్తం చేశారు. 'వ్యవసాయం నుంచి ఫ్యాషన్' నినాదంతో స్థాపించిన ఈ పార్కు ద్వారా వరంగల్ త్వరలోనే ప్రధాన వస్త్ర కేంద్రంగా మారుతుందని ఆయన ఆకాంక్షించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2023లో కాకతీయ టెక్స్‌టైల్ పార్కులో యూనిట్కు శంకుస్థాపన చేశామని పేర్కొన్నారు. దీనిలో భాగంగానే 11 యంగ్ వన్ కార్పొరేషన్ ఫ్యాక్టరీలకు భూమిపూజ చేశామని గుర్తు చేశారు. అన్ని యూనిట్లు పూర్తి స్థాయిలో ప్రారంభమైతే వరంగల్ రాష్ట్రంలోనే కాక, దేశంలోనే ఒక ప్రధాన వస్త్ర కేంద్రంగా రూపుదిద్దుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సుప్రీంకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం?

- సుధీర్ఘంగా ప్రభుత్వ పెద్దల మంతనాలు
- బీసీ కోటాపై హైకోర్టు స్టే విధింపుపై నిర్ణయం
- ఎన్నికల నోటిఫికేషన్ స్టే తీర్పుపైనా...



హైదరాబాద్, అక్షర దర్బార్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై జారీ చేసి జీవో నంబర్ 9తో పాటు ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన స్టేపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. హైకోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేసి ఎన్నికల నిర్వహణకు అనుమతించాలని కోరనుంది. ఎన్నికల ప్రక్రియ, నామినేషన్ల స్వీకరణ కూడా ప్రారంభమైనందున ఇందులో హైకోర్టు జోక్యం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో వాదించనుంది. జీవో 9ను అమలు చేయాలని కోరనుంది. సుప్రీంకోర్టుకు వెళ్లే అంశంపై కాంగ్రెస్ నేతలు జూమ్ సమావేశం నిర్వహించారు. సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ సింఘ్వీతో మాట్లాడారు.

# బావిలో పడి ఇద్దరు పిల్లల మృతి

## మానుకోట జిల్లా ఎంచగూడెంలో ఘటన

అక్షర దర్బార్, మహబుబాబాద్: మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఎంచగూడెంలో శనివారం విషాదం చోటుచేసుకుంది. దసరా పండుగ కోసమని ఇటీవల ఎంచగూడెం గ్రామానికి ఇటికాల నర్సయ్య, స్వాతి దంపతుల కుమారుడు రితిక్, నర్సయ్య సోదరి అనిత, శ్రీనివాస్ దంపతుల కుమారుడు జతిన్ అమ్మమ్మ ఇంటికి వచ్చారు. అయితే... వీరి బంధువు ఒకరు చనిపోవడంతోకుటుంబ సభ్యులందరూ వేరే గ్రామానికి వెళ్లారు. ఇంటి వద్ద ఉన్న రితిక్, జతిన్ కలిసి.. గ్రామ శివార్లలో ఉన్న వ్యవసాయ బావి వద్దకు బహిర్భుమికి వెళ్లారు. ఇద్దరు కూడా ప్రమాదవశాత్తు బావిలో పడి ప్రాణాలు కోల్పోయారు. బావిలో తేలియాడుతున్న పిల్లలను చూసి స్థానికులు అప్రమత్తమయ్యారు. పోలీసులకు సమాచారం అందించారు. కొత్తగూడ ఎస్ఐ రాజ్ కుమార్ తన బృందంతో ఘటనాస్థలానికి చేరుకుని రితిక్, జతిన్ మృతదేహాలను బావిలో నుంచి బయటకు తీశారు. ఇద్దరు పిల్లలు చనిపోవడంతో వారి తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# వరంగల్ లో ఇంక్యూబేషన్ కేంద్రం

- నల్లగొండ జిల్లాలో కూడా.. కేయూ, ఎంజీయూ ఒప్పందాలు
- తెలంగాణను `ఇన్నోవేషన్ హబ్`గా మార్చాలన్నదే ప్రభుత్వ ధ్యేయం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- హైదరాబాద్‌లో కాకతీయ యూనివర్సిటీ ఫార్మా అలుమ్ని



హైదరాబాద్, అక్షర దర్బార్:
తెలంగాణను ఇన్నొవేషన్ హబ్ గా మార్చాలన్నదే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని, దీనిలో భాగంగానే వరంగల్, నల్లగొండలో టీ-హబ్ తరహాలో ఇంక్యూబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఏర్పాటుపై త్వరలోనే కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ), మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయాల(ఎంజీయూ)తో ఎంవోయూలు కుదుర్చుకుంటామని తెలిపారు. హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో రెండ్రోజుల పాటు నిర్వహించనున్న కాకతీయ యూనివర్సిటీ ఫార్మా అలుమ్ని గోల్డెన్ జూబ్లీ వేడుకలను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణను గ్లోబల్ ఫార్మా, లైఫ్ సైన్సెస్ హబ్ గా మాత్రమే కాకుండా 'ఫార్మసీ ఆఫ్ పర్పస్'గానూ మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. రీసెర్చ్ ను మార్కెట్‌కు, పాలసీని రోగికి అనుసంధానించే సమగ్రమైన 360 డిగ్రీల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 18 నెలల్లోనే లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్తగా రూ.54వేల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. ఎలీ లిల్లీ వటి అంతర్జాతీయ ఫార్మా దిగ్గజ కంపెనీలను తెలంగాణకు తీసుకొచ్చి, ఇక్కడి యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు.డాక్టర్ల కంటే వేగంగా రోగాలను నిర్ధారించినా, అనుభూతి చెందే మనసును మాత్రం ఏ యంత్రం భర్తీ చేయలేదన్నారు. దేశంలో తమ అనుభవాన్ని 'నాలెడ్జ్ ఇన్వెస్ట్ మెంట్'గా పెట్టేందుకు ముందుకు రావాలని ప్రవాసీ భారతీయ నిపుణులకు విజ్ఞప్తి చేశారు. పేటెంట్లను కాకుండా ఆవిష్కరణల వల్ల ఎంత మందికి మేలు జరిగిందన్నదే చరిత్ర గుర్తుంచుకుంటుందన్నారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి, డాక్టర్ బి.ప్రభా శంకర్, రాంప్రసాద్ రెడ్డి, ప్రద్యుమ్న, డాక్టర్ తామర విజయ్ కుమార్, ప్రొఫెసర్ భాస్కర్ ఆర్.జాస్తి, రాజేశ్వర్ తోట, ప్రొఫెసర్ జె. కృష్ణవేణి పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలి

- అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయించాలి
- జాగృతి అధినేత్రి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

అక్షర దర్బార్, హైదరాబాద్: రాష్ట్రంలో బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుల అమలుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కోరారు. బిల్లుల చట్టబద్ధత కోసం సీఎం రేవంత్ రెడ్డి యత్నించాలని 'ఎక్స్' వేదికగా కోరారు.



అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి వద్ద, చట్టసవరణ బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉండగానే కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన జీవో నం.9పై హైకోర్టు స్టే విధించిందన్నారు. బిల్లులను ఆరు నెలలుగా కోల్డ్ స్టోరేజీలో పెట్టిన కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించి న్యాయ పోరాటం చేయాలని సూచించారు. ఇప్పటికే ఆలస్యమైందని, ఇకనైనా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు.

# బాబోయ్ కోతులు..

- ప్రజలపై దాడి చేస్తున్న వానరాలు
- బెంబేలెత్తుతున్న గ్రామస్తులు

అక్షర దర్బార్ నల్లబెల్లి : నల్లబెల్లి మండలంలో కోతులు భీభత్సం సృష్టిస్తున్నాయి. ఇండ్లలోకి చొరబడి ఎదురైన వారిని కరుస్తూ హంగామా చేస్తున్నాయి. దీంతో కోతులు కనిపిస్తేనే బాబోయ్ అంటూ స్థానికులు బెదిరిపోతున్నారు. ఇటీవల పలువురు గ్రామస్తులు కోతుల దాడి బారిన పడి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న ఘటనలు ఉన్నాయి.. కోతుల నుంచి రక్షించాలంటూ



గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి ముందు తమ బాధను మొరపెట్టుకుంటున్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా తిరుగుతూ ఇండ్లలోకి చొరబడి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్తున్నాయని బాధితులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతుల బాధ నుంచి విముక్తి కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.





# కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

అక్షర దర్బార్, భూపాలపల్లి : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమం నాలుగో రోజు ఉత్సాహంగా కొనసాగుతోంది. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను నిరాశపరిచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు పిలుపునిస్తున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో PACS చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, మాజీ కౌన్సిలర్ మంగళపల్లి తిరుపతి, మాజీ మున్సిపల్ చైర్మన్ బండారి రవి, ఆలయ కమిటీ డైరెక్టర్ పొనుగోటి రమేష్, 12వ వార్డ్ అధ్యక్షుడు మేనం రాజేందర్, నాయకులు పోలవేని అశోక్, మామిడి కుమార్, బేతు రమేష్, జనగాం శ్రీనివాస్, గండి సంతోష్, దేనవేని లక్ష్మణ్, జోరూ ఈశ్వర్, యూత్ నాయకులు బొడ్డు దేవేందర్, దొంగల కుమార్, ఆఫ్రోజ్, కుమార్ పాల్గొన్నారు.

# 20 ఏళ్ల కల సాకారం..

## పరకాల 9వ వార్డులో కొత్త కరెంట్ పోల్.



అక్షర దర్బార్ ,పరకాల: పరకాల మున్సిపాలిటీ 9వ వార్డులోని ఐడియా ఆఫీస్ ప్రాంతంలో వాహనదారులు, కాలనీవాసులు ఇన్నేళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యకు శనివారం ముగింపు పలికింది. గత 20 ఏళ్లుగా ఎన్నో ప్రయత్నాలు జరిగినా, కరెంట్ పోల్ ఏర్పాటు కాలేదు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ, మాజీ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి ఆధ్వర్యంలో కొత్తగా విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో సరిగ్గా కరెంట్ స్తంభం లేకపోవడంతో రహదారి పొడవునా చీకటి వ్యాపించి, రాత్రి సమయాల్లో వాహనదారులు, నడిచే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉండేది. ఈ నేపథ్యంలో, కౌన్సిలర్ పూర్ణచారి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, సంబంధిత శాఖల సమన్వయంతో కరెంట్ పోల్ ఏర్పాటు చేయించారు. "ఎంతో మంది ప్రయత్నించినా సాధ్యం కాలేదు. కానీ మా కౌన్సిలర్ పట్టు వదలకుండా సుసాధ్యం చేశారు," అంటూ పూర్ణచారికి అభినందనలు తెలిపారు.

# పప్పు ధాన్యాల సాగు లాభదాయకం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- పీఎం ధన ధాన్య కృషి యోజన, మిషన్ పప్పు ధాన్యాల కార్యక్రమం ప్రారంభం




అక్షర దర్బార్, భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్‌లో విజువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన, మిషన్ పప్పు ధాన్యాల కార్యక్రమం ప్రారంభం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ, "పప్పు ధాన్యాల సాగు రైతులకు లాభదాయకం మాత్రమే కాక, దేశ ఆహార భద్రతకు కూడా దోహదం చేస్తుందని అన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం యోజనను సమర్థవంతంగా అమలు చేయాలి" అని తెలిపారు. అలాగే, రైతులు ఆధునిక సాగు పద్ధతులు, మట్టి పరీక్షలు, నీటి సంరక్షణ పద్ధతులు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖాధికారులు, రైతు సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఎంజేపీ గురుకులంలో కలెక్టర్ తనిఖీ




అక్షర దర్బార్, దుగ్గొండి: దుగ్గొండి మండలంలోని మహాత్మ జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. వసతి గృహాలు, భోజనం, శుభ్రత, విద్యా ప్రమాణాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. భోజన నాణ్యత మెరుగుపరచాలని, ప్రతిరోజు మెనూ పాటించాలన్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సైన్స్ ల్యాబ్, బాస్కెట్బాల్ కోర్టు, కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అంతిమయాత్రలో పాల్గొన్న సోదా



అక్షర దర్బార్, పరకాల: పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తల్లి రంగమ్మ అనారోగ్యంతో మరణించారు. శనివారం దహన సంస్కారాలు నిర్వహించగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ ఆమె అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్స్ పంచగిరి జయమ్మ హరిప్రసాద్, నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు రాజు, అడప రాము తదితరులు పాల్గొన్నారు.



నల్లబెల్లి మండలం దస్తగిరిపల్లె గ్రామానికి చెందిన హోంగార్డ్ కవిత సురేష్ గౌడ్ కూతురు సాత్విక రాజేష్ గౌడ్ వివాహం నల్లబెల్లిలోని సుమంగళి ఫంక్షన్ హాల్లో జరగగా మాజీ ఎమ్మెల్యే పెద్ది హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



# బాలికల హక్కులపై అవగాహన అవసరం

## జడ్జి దిలీప్ కుమార్ నాయక్

అక్షర దర్బార్, భూపాలపల్లి : కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్ దిలీప్ కుమార్ నాయక్ హాజరై మాట్లాడారు. బాలికలు తమ హక్కులను తెలుసుకొని సాధించుకోవాలి, బాల్య వివాహాలకు దూరంగా ఉండాలి అని సూచించారు. సమాజంలో పాతుకుపోయిన దురాచారాలను అధిగమించి ముందుకు సాగాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల పిలుపునిచ్చారు. అనంతరం 140 మంది విద్యార్థినులకు ప్యాడ్లు, కంపాస్ బాక్స్ లు, పెన్నులు బహుమతులుగా పంపిణీ చేశారు.



# ప్రతి ఒక్కరికీ న్యాయ సహాయం అందాలి

## పానుగంటి విష్ణువర్ధన్

అక్షర దర్బార్, కేసముద్రం : నేటి సమాజంలో కులమతం తేడా లేకుండా అందరికీ న్యాయ సహాయం అందేలా జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కృషి చేస్తున్నట్లు జాతీయ మానవ హక్కుల న్యాయసేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ తెలిపారు. శనివారం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక గిరిజన గురుకుల కళాశాల విద్యార్థులకు న్యాయ సంబంధిత పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా, ఉచిత న్యాయసేవ, రైతుల సాగుచట్టాలు, మానసిక ఆరోగ్య చట్టాలు, లైంగిక నేరాల నుండి పిల్లలను రక్షించే చట్టాలు, కుటుంబ తగాదాలు, సమాచారం హక్కు చట్టం, ర్యాగింగ్ నిషేధ చట్టం, లోక్ అదాలత్, బాల్య వివాహాల నిర్మూలన తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ హర్షిత, శ్రీలత, సునీత పాల్గొన్నారు.



# బీసీలకు రిజర్వేషన్లపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదు

**బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సారంగపాణి**

అక్షర దర్బార్, నల్లబెల్లి: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి అన్నారు. నల్లబెల్లి మండల కేంద్రంలో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, "కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయలేని కాంగ్రెస్ మాటల గారడితో గద్దె నెక్కింది," అని విమర్శించారు. జీవో నెంబర్ 9 ద్వారా బీసీల హక్కులను దోచుకుందని, రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చి రాజ్యాంగబద్ధం చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి నిజంగా బీసీల పట్ల చిత్తశుద్ధి కలిగి ఉంటే ఢిల్లీలో పోరాడాలని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో చెట్టు పెల్లి మురళీధర్, కక్కర్ల శ్రీనివాస్ గౌడ్, కొత్తపెల్లి కోటీ లింగాచారి, క్యాతం శ్రీనివాస్, గోనె రాంబాబు, గుగులోతు రాము తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు అన్యాయం చేస్తున్న కేంద్రం

**బీఎస్ యూ నేత మంద సురేష్**



అక్షర దర్బార్ ,పరకాల: రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానం చేసి గవర్నర్, రాష్ట్రపతికి పంపి 6 నెలలు అయినా కేంద్ర బీజేపీ ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని బహుజన స్టూడెంట్స్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద సురేష్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే రావడానికి ఇదే కారణమని తెలిపారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు మాత్రం తక్షణమే అమలు చేస్తూ కేంద్రం చూపిన ఉత్సాహం బీసీల పట్ల లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల గురించి మాట్లాడే మోడీ, వాస్తవంగా బీసీలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంఘాలతో, అన్ని రాజకీయ పార్టీలతో చర్చించి రిజర్వేషన్ల అమలుకు న్యాయబద్ధంగా ముందుకెళ్లాలని డిమాండ్ చేశారు. బీసీల ఉద్యమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి బీఎస్ యూ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.



# చల్లా పరామర్శ..

అక్షరదర్బార్, పరకాల: బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తల్లి రేగూరి రంగమ్మ శుక్రవారం మృతి చెందగా పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి శనివారం రంగమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు ఉన్నారు.


# మానవాళికి పొంచి ఉన్న ప్లాస్టిక్ ముప్పు

**—ఐసీడీఎస్ సూపర్వైజర్ జయప్రద**



అక్షర దర్బార్, చిట్యాల: ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించకపోతే మానవాళికి తీవ్రమైన ప్రమాదం పొంచి ఉందని ఐసీడీఎస్ సూపర్వైజర్ జయప్రద హెచ్చరించారు. శనివారం చిట్యాల మండల కేంద్రంలోని 1వ అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవాల సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్లాస్టిక్‌కి బదులుగా కాటన్ బ్యాగులు, ఇత్తడి, స్టీల్, రాగి పాత్రలు వాడాలని సూచించారు. అనంతరం కస్తూర్బా హాస్టల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జయప్రద, బాలికలు విద్య, ఆరోగ్యం, క్రీడలు, నైపుణ్యాభివృద్ధిలో ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంధ్యారాణి, భాగ్యలక్ష్మి, ఉమా, సుజాత, అరుణ, జ్యోతి, ఆశా వర్కర్లు, కస్తూర్బా ఇన్‌చార్జ్ రజిత, ఉపాధ్యాయులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.





# కొండా వర్సెస్ పొంగులేటి



- తెరపైకి ఇద్దరు మంత్రుల వివాదం
- మేడారం టెండర్ల విషయంలో భేదాభిప్రాయాలు
- అభివృద్ధి పనుల టెండర్ల మళ్లింపుపై సురేఖ అభ్యంతరం
- పొంగులేటి తన మనిషికి కేటాయించుకున్నారని ఫిర్యాదు
- ఉమ్మడి జిల్లాలో హాట్ టాపిక్ గా మంత్రుల వివాదం

అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి: మేడారం అభివృద్ధి పనుల టెండర్ల విషయంలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్య భేదాభిప్రాయాలు వచ్చాయని సమాచారం. మేడారంలో ఇటీవల పర్యటించిన సీఎం రేవంత్ పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన సంగతి తెలిసిందే. అయితే.. తన శాఖకు సంబంధించిన రూ.71 కోట్ల పనులను మంత్రి పొంగులేటి తన మనిషికి ఇప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి కొండా సురేఖ ఆరోపిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే ఆమె తాజాగా సీఎం రేవంత్ నివాసానికి వెళ్లి మరీ మంత్రి పొంగులేటిపై ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. మంత్రి పొన్నం ప్రభాకర్ తనపై అనుచిత వ్యాఖ్య చేశారంటూ అడ్లూరి లక్ష్మణ్ ఓ వీడియో రిలీజ్ చేయడం తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపింది. పొన్నం క్షమాపణలు చెప్పి తీరాల్సిందేనని పట్టుబట్టారాయన. ఈ క్రమంలో సీఎం సూచనతో.. టీపీసీసీ చీఫ్ మధ్యవర్తిత్వం వహించడంతో పొన్నం క్షమాపణలు చెప్పగా ఆ పంచాయితీ ముగిసింది. తాజాగా మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి వివాదం రూపంలో పార్టీ మరో తలనొప్పి వచ్చింది.

## మంత్రి పొంగులేటి పెత్తనమెందుకు?

**మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి**

వరంగల్ జిల్లా రాజకీయాల్లో ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జోక్యం చేసుకుంటున్నారంటూ తాజాగా కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. రాష్ట్ర దేవాదాయ శాఖలో పొంగులేటి జోక్యంపై ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేకు ఫిర్యాదు చేశారని తెలిసింది. మేడారం టెండర్లను మంత్రి పొంగులేటి తన సొంత కంపెనీకి పనులు ఇప్పించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు బోగట్టా. ఈ వ్యవహారంలో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీతోపాటు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్కూ కొండా మురళి ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో హైకమాండ్ నుంచి సానుకూల స్పందన వచ్చినట్లు ఆయన తెలిపారు.

# లాయర్ పై చర్యలు తీసుకోవాలి

**అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య**



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయిపై షూ విసిరి దాడికి ప్రయత్నించిన అడ్వకేట్ రాకేష్ కిషోర్‌పై దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య డిమాండ్ చేశారు. శనివారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చౌరస్తాలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీజేఐపై దాడి రాజ్యాంగంపై చేసిన దాడిగా భావిస్తున్నామని, రాకేష్ కిషోర్‌పై దేశద్రోహం కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మతోన్మాద దృక్కోణంతో నిమ్న వర్గానికి చెందిన జస్టిస్ గవాయిపై దాడి జరగడం తీవ్రంగా ఖండిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం దీనిపై నైతిక బాధ్యత వహించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి రాజేందర్, మండల నాయకులు వంతడుపుల సారంగపాణి, జీడి సంపత్, బండారి రాజు, బండారి కుమార్, బిక్షపతి, చెరిపెల్లి సురేందర్, బండారి రాజయ్య, బండారి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే న్యాయం

**- బాధావత్ పవన్ కళ్యాణ్**

అక్షర దర్బార్, కేసముద్రం : ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని మహబూబాబాద్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాధావత్ పవన్ కళ్యాణ్ నాయక్ అన్నారు. శనివారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండా (ఎస్టీ కాలనీ)కి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారురాలు గుగులోత్ సంగీత–వీరన్న ఇంటి నిర్మాణ పనుల్లో భాగంగా ధర్వాజకు పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో బాధావత్ పవన్ కళ్యాణ్ పాల్గొని లబ్ధిదారులతో కలిసి ధర్వాజ ప్రతిష్టాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు విడతల వారీగా రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుందని, ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తండావాసులు, తదితరులు పాల్గొన్నారు.






# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI NO.TELTEL/2022/81915